# చీపురుపల్లి ఎస్బిఐకి ఏమైంది?... ఉద్యోగుల తీరుపై ఖాతాదారుల అసహనం..



చీపురుపల్లి మార్చి 13 ప్రభాతవార్త

ఈ నగరానికి ఏమైంది ఒకవైపు పొగ మరోవైపు ముసి.. ఈ ప్రకటన నిత్యం మనం సినిమా హాల్లో వింటూ ఉంటాం.. తాజాగా ఈ ప్రకటన చీపురుపల్లిలో స్టేట్ బ్యాంక్ సేవలు రూపంలో హల్చల్ చేస్తుంది.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీపురుపల్లి శాఖకు ఏమైంది?.. వేలాదిమంది ఖాతాదారులు, కోట్లాది రూపాయల లావాదేవీలు, అన్నీ ఉన్నప్పటికీ ఉద్యోగుల తీరు పట్ల వినియోగదారుల ఫిర్యాదులు వెల్లువొత్తుతున్నడంతో చీపురుపల్లి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖకు ఏమైంది అంటూ పలువు వ్యాఖ్యానిస్తున్నారు. రాజశేఖర్ ఉద్యోగుల తీరు పట్ల వినియోగదారులు విశాఖపట్నం జోనల్ స్థాయి అధికారులకు ఫిర్యాదులు చేయడంతో ఏజీఎం సాయి అధికారులు సమావేశాన్ని ఏర్పాటు చేసి ఉద్యోగులను మందలించడం జరిగింది. ఏడాది క్రితం వరకు ఈ శాఖ నుండి సంతృప్తికరమైన సేవలు అందుకున్న వినియోగదారులు ఒక్కసారిగా విసుకుసందనం పట్ల ఆ శాఖ ఉన్నతాధికారులు ఆరా తీస్తున్నట్లు సమాచారం. చీపురుపల్లి శాఖలో సుమారు 15 మంది ఉద్యోగులు విధులు వారి వారి స్థాయిలో నిర్వహిస్తున్నప్పటికీ ఒక్కరు ఇద్దరు ఉద్యోగులు మినహా బ్యాంకు మేనేజర్ తో పాటు కలుపుకొని మిగిలిన వారంతా వినియోగదారుల ఆగ్రహానికి గురి కావడం విశేషం. ఈ మేరకు విశాఖపట్నం రీజియన్ ఏజీఎం సురేష్ ఉద్యోగులను వినియోగదారులను సమావేశపరచి వినియోగదారుల కష్టనష్టాలను అడిగి తెలుసుకోవడంతో పాటు బ్యాంకు ఉద్యోగులను కూడా హెచ్చరించడం జరిగింది, భవిష్యత్తులో ఎటువంటి ఫిర్యాదులు ఉన్న నేరుగా సంబంధిత ఉద్యోగి పేరుతో పాటు తనకు ఫిర్యాదు చేయాలంటూ ఏజీఎం స్పష్టం చేయడంతో ప్రస్తుతం బ్యాంకు ఉద్యోగుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ప్రధానంగా బ్యాంకు పనివాళ్లలో వినియోగదారులను పనిచేయకుండా కౌంటర్ల చుట్టూ వినియోగదారుడు విసిగి చెందిన వరకు ఉద్యోగుల తిప్పలు పెట్టడం పట్ల వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకు పనిగా ముగియక ముందే ప్రధాన ద్వారాలు మూసివేసి వినియోగదారుని బయటికి పొమ్మను పోవడం పట్ల అధిక సంఖ్యలో వినోదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వినియోగదారుల ఫిర్యాదులపై స్పందించిన ఏజీఎం భవిష్యత్తులో ఇటువంటి తప్పులు జరగకుండా చర్యలు తీసుకుంటామంటూ వినియోగదారులకు భరోసా కల్పించారు. అంతేకాకుండా బ్యాంకు ఉద్యోగులు ఏ ఒక్కరైనా వినియోగదారుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామంటూ ఆయన హెచ్చరించారు.

# వెడవీక్ వన్ దన్ వికాస కేంద్రం ఏర్పాటు

పార్వతీపురం, మార్చి 13 ప్రభాతవార్త :



రైతులు వద్ద నుండి జీడిపిక్కలను వెడవీక్ వన్ దన్ వికాస కేంద్రం ద్వారా ప్రభుత్వ కొనుగోలు చేస్తుందని ఏపీఎం సన్నీ బాబు అన్నారు. గురువారం మండలంలో ఆయన రైతులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న ఆరు వెడవీక్ వన్ దన్ వికాస కేంద్రం కేంద్రాల ద్వారా రైతులు దగ్గర జీడి పిక్కలు కొనుగోలు చైయడం జరుగుతున్నది అని అన్నారు. కాబట్టి రైతులు దళారులకు జీడిపిక్కలను తక్కువ దరకి ఇవ్వకుండా ఈ వికాస్ కేంద్రాల ద్వారా విక్రయాలు జరిపించాలని, దళారుల బారిన పడకుండా ఉండాలని అన్నారు. అలాగే గంగాపురం పంచాయతీలో కోరి తాన్న వలస రైతులు తో మాట్లాడుతూ వారికి కూడా అందుబాటులో వెడవీక్ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని ఈ అవకాశం వినియోగము చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు సీసీ అప్పునాయుడు వి ఓ ఏ రైతులు హాజరయ్యారు.

# విద్య, ఆరోగ్యం ప్రభుత్వానికి రెండు కళ్లు

## రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు.. కాంతారావు



కురుపాం, మార్చి 13 ప్రభాతవార్త

విద్యార్థుల విద్య, ఆరోగ్యం ప్రభుత్వానికి రెండు కళ్ళు వంటివని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి. కాంతారావు అన్నారు. గురువారం జిల్లా పర్యటనలో భాగంగా కురుపాం లో అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలు, ఎమ్ ఎల్ ఎస్ పాయింట్, మొబైల్ డిస్పెన్సివ్ యూనిట్ వాహనం ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీని విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. మండల పరిషత్తు పాఠశాల ఆవరణంలో మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ వాహనం ద్వారా అందిస్తున్న సరుకుల పంపిణీని పరిశీలించారు. సరుకుల పంపిణీలో కొలతలు ఏమైనా తేడా ఉన్నదా, ఎంత మేర సరుకులు నిల్వ ఉన్నవి తదితర అంశాలపై నిశితంగా చూశారు. అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలో స్టోర్ రూమ్ లో సరుకుల నిల్వలు, రిజిస్టర్ల నిర్వహణ, కోడిగుడ్ల నిల్వలు సక్రమంగా ఉన్నవి లేనిది తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు అందిస్తున్న పోషక ఆహారాన్ని, వంటకాలను ఆహార భద్రతాధికారి వై.రామయ్యతో తనిఖీలు నిర్వహించి సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సక్రమంగా అమలు చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో నాణ్యమైన విద్య, మంచి పౌష్టికాహారం అందే విధంగా పర్యవేక్షించేందుకు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రక్తహీనత నివారణకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి అదనపు పౌష్టికాహార కిట్లను అందిస్తున్నందున చిత్తశుద్ధితో పనిచేసి రక్త హీనత బాధితుల సంఖ్య తగ్గించాలని అంగన్వాడీ కార్యకర్తలను సూచించారు. విద్యార్థులకు ఆకు కూరలు, సాంబార్లో క్యారెట్ ఉండే విధంగా జాగ్రత్తలు పాటించాలని కోరారు. జిల్లా పౌరసరఫరాల శాఖ ఎమ్ ఎల్ ఎస్ పాయింట్ ను సందర్శించారు. కందిపప్పు, బియ్యం, పంచదార, పామాయిల్ సరుకుల నిల్వలు, రిజిస్టర్ ల నిర్వహణను పరిశీలించి వివరాలపై ఆరా తీశారు . రిజిస్టర్ లోని సరుకుల వివరాలు, గోదాంలోని సరుకులు తూనిక ప్రకారం సరిపడా ఉండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడనుంచి మోడల్ స్కూల్ ను సందర్శించారు. విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన వంటకాలను రుచి చూశారు. స్వయంగా విద్యార్థులను వడ్డించి ప్రతిరోజూ మెనూ ప్రకారం సక్రమంగా నాణ్యమైన భోజనం అందిస్తున్నది లేనిది ఆరా తీశారు. అనంతరం గర్భిణీలకు, బాలింతలకు అదనపు పౌష్టికాహార కిట్ల ను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనివాసరావు, జి సి జీ మేనేజర్ మహేంద్ర కుమార్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి కనకదుర్గ, వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ టి. జగన్మోహన్ రావు, తూనికలు కొలతల అధికారి కే. రత్నరాజు, మండల విద్యాశాఖ అధికారి నిమ్మక సత్యనారాయణ, సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఈ. అప్పన్న, సహాయక సాంఘిక సంక్షేమ అధికారి కుమారి పీ. రాణి, ఎంఎల్ఎస్ పాయింట్ ఇంచార్జ్ బాడంగి బలరాం, ప్రధానోపాధ్యాయులు సారిక, బి.రామలక్ష్మి, సి డి పి ఓ ఆర్. విజయ గౌరీ, తదితరులు పాల్గొన్నారు.

# పి-4 సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి : ఎంపిడిఒ

మక్కువ మార్చి 13 ప్రభాతవార్త:

తూరుమామిడి గ్రామ పరిధిలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన మినీ గోశాలలు మరియు ఇంకుడు గుంతల ను ఎంపీడీవో డిడి స్వరూపారాణి పరిశీలించారు. అనంతరం ఆమె తూరుమామిడి సచివాలయము సందర్శించి, సిబ్బంది చేయుచున్న పీ 4 సర్వే పరిశీలించడం జరిగినది. 54 మాత్రమే సర్వే చేసినందున అసంతృప్తి వ్యక్తపరిచి ఎట్టి పరిస్థితిలలోను శనివారం లోపు సర్వేని పూర్తి చేయవలిసినదిగా సిబ్బందిని ఆదేశించడమైనది. ఎన్ఆర్ఈజీఎస్ సాంకేతిక సహాయకులు జె శ్రీకాంత్ మరియు క్షేత్ర సహాయకులు గ్రామ సర్పంచ్ రెడ్డి కృష్ణం నాయుడు పాల్గొన్నారు.



# భవిష్యత్‌లో డ్రోన్ల దే కీలకపాత్ర

## సెంచూరియన్ ప్రొఫెసర్ అనిల్ కుమార్

విజయనగరం/ నెల్లిమర్ల, మార్చి 13 ప్రభాతవార్త.



భవిష్యత్‌లో డ్రోన్లు కీలకపాత్ర పోషించనున్నా యని సెంచూరియన్ విశ్వవిద్యా లయం డీన్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ అనీల్ కుమార్ అన్నారు. కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం, సెంచూరియన్ విశ్వవిద్యాలయం సంయుక్తంగా కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తొన్న వింగ్స్ ఆఫ్ ఇన్నోవేషన్: ఎంపవరింగ్ స్కిల్స్ త్రో డ్రోన్ టెక్నాలజీ అనే వర్క్ షాపు ముగింపు సమావేశం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిమోట్ పైలట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ (ఆర్పీటీవో)లో ఉపాధి అవకాశాల గురించి వివరించారు. చీఫ్ పాట్రన్ గా పాల్గొన్న కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ టి. శ్రీనివాసన్ మాట్లాడుతూ రానున్న కాలంలో డ్రోన్లు ఏయే రంగాలలో ఉపయోగించడానికి అవకాశం ఉందో వివరించారు. గిరిజన ప్రాంతాలలో నేలల స్వభావం, నీటి వనరుల లభ్యత, ఆరోగ్య సేవలు అందించడంలో డ్రోన్లు కీలకపాత్ర పోషించనున్నా యని అన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ శరత్ చంద్రబాబు, డాక్టర్ బొంతు కోటయ్య తదితరులు ప్రసంగించారు. అనంతరం సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో సూపర్ బీ ఏరోనాటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో తయారు చేస్తొన్న డ్రోన్ల తయారీ, పరిశోధన, డ్రోన్ల ప్రయోగం తదితర వాటిని తిలకించారు. ఈ కార్యక్రమానికి కో ఆర్డినేటర్లుగా డాక్టర్ కె.లత, డాక్టర్ ప్రేమ చట్టర్జీ, డాక్టర్ ఎన్.వి.ఎస్.సూర్యనారాయణతోపాటు డాక్టర్ ఎం.జి.నాయుడు, డాక్టర్ బి.వెంకటేశ్వర్లు, డాక్టర్ కె.దివ్య, డాక్టర్ ఎం.ప్రసాద్, వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ మజ్జి గౌరమ్మ భద్రకాళి జాతర మహోత్సవం

దత్తిరాజేరు, మార్చి 13 ప్రభాతవార్త



మండలంలోని పెదమానాపురం సంతలో జరుపబడిన శ్రీ మజ్జి గౌరమ్మ భద్రకాళి 20వ జాతర మహోత్సవ పండుగను 16 తేదీ అనగా ఆదివారం నిర్వహించడం జరుగుతుందని జడ్పీటీసీ సభ్యురాలు రౌతు రాజేశ్వరి తెలిపారు ఆలయ నిర్వాహకులు రౌతు లేటు సూర్యనారాయణ కుమారులు జగదీష్ లేటు జయప్రసాద్.నాయుడు వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో జాతర నిర్వహిస్తారు ఆరోజునఆలయ అర్చకులు రాపాక వెంకటరమణ శర్మ శ్రీనివాస్ శర్మ సోదరులు పూజా కార్యక్రమాలు మరియు గోత్రనామాలతో భక్తులకు అభిషేకాలు చేస్తారు కోరిన కోర్కెలు తీర్చే చల్లని తల్లి అని.భక్తులు నమ్మకంచుట్టుపక్క గ్రామాలు వారు మొక్కులు తీర్చుకుంటారు అనంతరం సాయంత్రం 9 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు చేపడతారు.

# ప్రభుత్వ భూములు ఆన్‌లైన్ త్వరితగతిన పూర్తి చేయాలి

గరుగుబిల్లి, మార్చి13 ప్రభాతవార్త:



ప్రభుత్వ భూములు ఆన్లైన్ లో నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాల్సి ఉందని పార్వతీ పురం సబ్ కలెక్టర్ అసుతోష్ శ్రీవాస్తవ అన్నారు. మండల తహసి ల్దార్ కార్యాలయ మును గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈనంద ర్భంగా కార్యాలయం సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా తహసిల్దార్ పి బాలను ప్రభుత్వ భూములు ఆన్ లైన్. తది తర వివరాలను అడిగి తెలుసుకు న్నారు. అనంతరం సబ్ కలెక్టర్ అసు తోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజలు తెలియజేసిన సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాల్సి ఉందని అధికారులకు దిశ నిర్దేశం చేశారు. దలైవలస గ్రామంలో చేపడుతున్న భూముల రీసర్వేలో ఎటువంటి తప్పిదాలు జరగకుండా అధికారులు చూసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మండ ల తహసిల్దార్ పి బాల, రెవెన్యూ పరిశీలకులు ఎస్ ఎస్ జి ప్రసాద రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘాట్ రోడ్డు లోయలో లారీ బోల్తా

పాచిపెంట, మార్చి 13 ప్రభాతవార్త



పాచిపెంట మండలం జాతి రహదారి లో పీకోనవలస చెక్పోస్ట్ సమీపం ఘాట్ రోడ్లో ఒరిస్సా నుండి గోధుమ లోడుతో వచ్చిన లారీ ప్రమాదవశాత్తు లోయలో పడిన అప్పటికి ఎవరికీ ప్రాణహాని జరగలేదని పాచిపెంట ఎస్సై వెంకట్ సురేష్ తెలిపారు. ఈ సంఘటన గత మూడు రోజుల క్రితం జరిగినప్పటికీ ఈ విషయం పోలీసులకు ఆలస్యంగా తెలిసింది. ఈ విషయం తెలుసు కున్న ఎస్ఐ వెంకట సురేష్ సంఘటన స్థలం చేరుకొనే లోయలో పడిన లారీని ఘాట్ రోడ్డు మీదకి క్రేన్ తో తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. అలాగే లారీలో ఉన్నగోధుమల బస్తాలను క్రేను సహాయంతో రోడ్డు మీదకి తరలించారు. లారీ డ్రైవరు క్లీనరు ప్రమాదాన్ని గమనించి లారీ నుండి రోడ్డు మీదకి గెంతి వేయడంతో ప్రాణాలతో బయటపడాలని తెలిపారు. రోడ్డు ప్రమాదం జరిగినప్పటికీ ఏ ఒక్కరికి ప్రాణాన్ని జరగలేదని ఎస్ఐ వెంకట సురేష్ తెలిపారు.

# టెన్త్‌లో శతశాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాల కీర్తి నిలపాలి

గరివిడి మార్చి,13 ప్రభాతవార్త



పదవ తరగతి లో శత శాతం ఉత్తీర్ణత సాధించి తాటిగూడ ఉన్నత పాఠశాల కీర్తిని జిల్లా స్థాయిలో నిలపాలని తాటి గూడ ఉన్నత పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ గంట్యాడ సన్యాసి రావు,మాజీ ప్రాదేశిక సభ్యులు శనపతి సన్యాసి రావు ,గంట్యాడ పైడి నాయుడు విద్యార్థుల కు ఉద్బోదించారు. గ్రామ పెద్దలు సమకూర్చిన పరీక్షల కిట్లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.సత్య శ్రీనివాస్ విద్యార్థుల కు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థుల కు గ్రామ పెద్దలు టెన్త్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పలు సూచనలు చేశారు.అలాగే శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీలత, శ్రీకాంత్, ఎల్.వి.జగన్నాధరావు,జ్యోతి శ్రీ, హైమావతి, శంకర రావు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగోరోజు కొన సాగుతున్న కార్మికుల సమ్మె



సాలూరు, మార్చి 13 ప్రభాతవార్త

పట్టణ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో కార్మికులు తమ బకాయి జీతాల కోసం అలాగే వారి సమస్యలపై సమ్మె చేపట్టి నాలుగో రోజు అయినప్పటికీ చిత్తశుద్ధి లేని పాలకవర్గం వేడుక చూస్తుందని యూనియన్ కమిటీ అధ్యక్షుడు కార్యదర్శి రాముడు, శంకర్ తెలిపారు. గురువారం ఉదయం వారు మాట్లాడుతూ పురపాలక సంఘంల్లో కార్మిక సమస్యలు పరిష్కరించడంలో పాలకవర్గం పూర్తిగా విఫలమైందని ఆవేదన చెందారు.అంతే కాకుండా ఉమ్మడి జిల్లాలో ఒక్క సాలూరు మున్సిపాలిటీలో మాత్రమే కార్మికులు జీతాలు చెల్లించిన పరిస్థితి ఉందని పనిముట్లు లేవని సబ్బులు చెప్పులు లేవని నూనెలు అనేక సమస్యలు తెలిపారు.అధికారులు పాలకవర్గం స్పందించుకుంటే సమ్మెను ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. పోలరాజు తౌడు రాజు వెంకన్న అర్జున్ పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం

వార్త

25 Glorious years

# వైసీపీ ప్రభుత్వం అవకతవకలకు పాల్పడింది

## విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతి రాజు

విజయనగరం, మార్చి 13 ప్రభాతవార్త ప్రతినిధి



టిడ్కో గృహాల లబ్ధిదారుల జాబితాకు సంబంధించి వైసీపీ ప్రభుత్వం అవకతవకలకు పాల్పడిందని విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతి రాజు ఆరోపించారు. గురువారం ఆమె శాసనసభలో మాట్లాడుతూ విజయనగరం నియోజకవర్గంలో టిడ్కో గృహాల లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. టిడ్కో లబ్ధిదారుల జాబితాలో వైసీపీ ప్రభుత్వం పేర్లు మార్చేసి వేరొకరి పేర్లతో గృహాలను కేటాయించిందని ఆమె విమర్శించారు. దీని వలన ఆ యా అసలైన లబ్ధిదారులు మున్ముందు ఇంటి కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం కోల్పోయారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో అసలైన లబ్ధిదారులకు న్యాయం చెయ్యాలని, నకిలీ లబ్ధిదారుల పేర్లను జాబితా నుంచి తొలగించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు.

# తాటిపూడి అభివృద్ధికి 23 కోట్లతో ప్రతిపాదనలు

## మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విజయనగరం, మార్చి 13 ప్రభాతవార్త ప్రతినిధి



తాటిపూడి జలాశయం వద్ద ఎకో టూరిజం అభివృద్ధిలో భాగంగా 23 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా రోప్ వే నిర్మాణం, జలాశయానికి రెండు వైపులా కేబుల్‌తో పాటు సస్పెన్షన్ వంతెన నిర్మిస్తామని ఆయన వివరించారు. రిక్రియేషన్ కోసం చిల్డ్రన్ పార్క్, బర్డ్స్ పార్క్, రెస్టారెంట్, క్లబ్ హౌస్, ఓపెన్ ఎయిర్ ఆంఫీ థియేటర్ తదితరాలకు ఇప్పటికే 10.63 ఎకరాలు కేటాయించామని కొండపల్లి తెలిపారు. పర్యాటకుల వసతి సదుపాయం కోసం ప్రస్తుతం ఉన్న కాటేజ్‌లను ఆధునీకరిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

# పరీక్షా సమయాల్లో ప్రణాళిక ప్రకారం చదువుకోవాలి : రాష్ట్ర చైర్మన్



గుర్ల, మార్చి 13 ప్రభాతవార్త

విద్యార్థులు పరీక్షా సమయాల్లో ఒత్తిడికి గురికాకుండా ఉండాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు సూచించారు.గురువారం స్థానిక కేజీబీవీ పాఠశాలను సందర్శించి పదవతరగతి చదువుతున్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పరీక్షలు రాసేటపుడు,ఆచరించవలసిన జాగ్రత్తలుపై పలు సూచనలు అందజేశారు.చదువుతో పాటు ఆహారం,ఆరోగ్య విషయాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రణాళికా బద్ధంగా చదువుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేసి ఏటువంటి ఇబ్బందికర పరిస్థితులు లేకుండా చూడాలని కోరారు.పాఠశాలలో మోలిక వసతులు కల్పించడంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జానకి,ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నెల్లిమర్ల, మార్చి 13, ప్రభాతవార్త

స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రం ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ బి సుదర్శన్ రావు సూచించారు. ఈ చలివేంద్రాన్ని ఆయన చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభించారు. ప్రధానంగా కార్యాలయానికి వచ్చిన వారి కోసం ఈ సదుపాయం కల్పించినట్లు తెలిపారు. వేసవి వేడి దృష్ట్యా ప్రతి ఒక్కరూ ఎప్పటికప్పుడు మంచినీరు తాగడం అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ లు రవిశంకర్, వి వి ఆర్ జగన్నాధ రావు, సత్యనారాయణ, మండల సర్వేయర్ టి దివ్య మానస, పారసం మాజీ సర్పంచ్ తర్లాడ శంకరరావు, ఆర్ ఐ వేణుగోపాల్, వీఆర్వోలు లక్ష్మి, వెంకటలక్ష్మి, సూరిబాబు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత శిక్షణతో పాటు సర్టిఫికేట్లు అందజేత

లక్కవరపుకోట, మార్చి 13 ప్రభాతవార్త

జిల్లా లోని వివిధ సామజిక వర్గాలకు చెందిన బి సి కాపు తెల్లగా బ్రాహ్మిన కమ్మ రెడ్డి ఆర్య వైశ్య క్షత్రీయ కార్పొరేషన్లకు చెందిన మహిళలకు కుట్టుమిసన్ లో బి సి కార్పొరేషన్ విజయనగరం ద్వారా ఉచిత శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ ఇచ్చి కుట్టు మిస్సన్ కూడా ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని దీనికి ఈ నెల 7 నుంచి దరఖాస్తులు ఆన్ లైన్ లో స్వీకరిస్తున్నట్లు ఎంపీడీఓ ఎస్ అప్పారావు తెలిపారు ఈ శిక్షణ 45 రోజులు 60 రోజులు 90 రోజులు గా విభజించారని రోజుకి 8 గంటలు రోజుకి 6 గంటలు రోజుకి 4 గంటలు శిక్షణ సమయాలను లబ్ధిదారులు ఎంచుకోవాలన్నారు 18 నుంచి 50 ఏళ్ళు వయసు కలిగి తెల్ల రేషన్ కార్డు ఆదయ ధ్రువీకరణ పత్రం కుల ధ్రువీకరణ ఆధార్ కార్డు లు కలిగిన మహిళలు వెబ్సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ తెలిపారు శిక్షణ సమయం లో ఉచిత భోజన వసతి సదుపాయం కల్పిస్తారని అన్నారు

# క్రాస్ ప్రోగ్రాం సద్వినియోగం చేసుకోండి

గజపతినగరం, మార్చి 13 ప్రభాతవార్త

ఈ వేసవిలో నీటి ఎద్దడి నివారణ చర్యలలో భాగముగా చేపడుతున్న క్రాస్ ప్రోగ్రాంను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక, జడ్పిటిసి గార తౌడు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద గురువారం క్రాస్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని ఎంపీపీ, జడ్పిటిసి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ, మండల పరిధిలోని 30 గ్రామ పంచాయతీలలో ఈనెల 13వ తేదీ నుంచి ఏప్రిల్ 28వ తేదీ వరకు ఈ క్రాస్ ప్రోగ్రాం నిర్వహించనున్నట్లు తెలిపారు, గ్రామాల్లో పాడైన బోర్ల నకు ప్రత్యేక మరమ్మత్తులు చేపట్టి, వాటిని వినియోగంలోనికి తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సర్పంచులు వినియోగించుకుని, గ్రామాల్లో తాగునీటి సమస్యలను ముందస్తుగా పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి. కళ్యాణి, ఆర్డబ్ల్యూఎస్ జేఈ ఎం. శ్రీనివాసరావు, సర్పంచ్ బెల్లాన త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం వార్త



# పార్టీ ఆవిర్భావ దినోత్సవ విజయవంతానికి ఛలో పిఠాపురం

## -మండల అధ్యక్షులు దొంపాక జయరాజు పిలుపు



కొత్తూరు, మార్చి 13 ప్రభాతవార్త

నేడు పిఠాపురంలోని చిత్రాడ వద్ద జరిగే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకను విజయవంతం చేయాలని కోరుతూ గురువారం జనసేన పార్టీ కొత్తూరు మండల అధ్యక్షులు దొంపాక జయరాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుపుకుంటున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మండలంలోని జనసైనికులంతా కలిసికట్టుగా విజయవంతం చేయాల్సిన గురుతర బాధ్యత అందరిపై ఉందని మండల అధ్యక్షులు అన్నారు. ఛలో పిఠాపురం కార్యక్రమ విజయానికి మంగళగిరి పార్టీ కార్యాలయం నుంచి పాతపట్నం నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించిన సంగతి జనసైనికులకు తెలిసిన విషయమే. నాపై నమ్మకంతో అదనపు బాధ్యతలు ఇవ్వడం పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. పార్టీ ఆవిర్భావ కార్యక్రమం అనంతరం జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్‌కళ్యాణ్ అన్న పేరు ప్రపంచ వ్యాప్తంగా మార్మోగిపోవాలని జయరాజు అన్నారు. అందుకే కనీవిని ఎరుగని రీతిలో ఏర్పాట్లు ఉంటాయని ఆయన అన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించుకునేందుకు ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో మెలుగుతూ కృషి చేయాలని జనసైనికులకు ఆయన విజ్ఞప్తి చేశారు. బైక్‌లపై వచ్చే యువత ఎటువంటి అవస్థలు పడకుండా, ఎటువంటి ప్రమాదాలకు గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జయరాజు సూచించారు. అలాగే తిరుగు ప్రయమాణంలో కూడా జనసైనికులు అవసరమైన చర్యలతో సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని మండల అధ్యక్షులు జయరాజు కార్యకర్తలను కోరారు.

# వసప మామిడి, అరటి తోటల్లో తిష్ట వేసిన ఏనుగుల గుంపు

## అరటి తోటలను ధ్వంసం చేసిన ఏనుగులు గుంపు -ఏనుగులు గుంపు రాకుండా శాశ్వత చర్యలు చేపట్టాలి

కొత్తూరు, మార్చి 13 ప్రభాతవార్త



కొత్తూరు మండలంలోని వసప గ్రామ శివారున గల అరటి మామిడి తోటల్లో నాలుగు ఏనుగుల గుంపు తిష్ట వేసినట్లు రుగడ బీట్ అధికారి ఉమామహేశ్వర రావు గురువారం స్థానిక విలేకర్లకు వెల్లడించారు. బుధవారం హంస, కడుము శివారులో చొరబడి అలజడి సృష్టించిన ఏనుగుల గుంపు రాత్రికి రాత్రిమండలంలోని కుంటిభద్ర మీదుగా వసప గ్రామ శివారులోని వసప సర్పంచ్ వలురౌతు ఆపీసురావుకు చెందిన అరటి, మామిడి తోటల్లో తిష్ట వేసినట్లు బీట్ అధికారి తెలిపారు. సర్పంచ్‌కు చెందిన నాలుగు ఎకరాల అరటి తోటలో చొరబడి ధ్వంసం చేశాయి. నాలుగు ఎకరాలు ఇప్పుడిప్పుడే అరటి గెలలతో నిండి ఉంది. ఇలాంటి సమయంలో ఏనుగుల గుంపు తోటలో చొరబడి ఇష్టానుసారంగా నాశనం చేస్తున్నాయని సర్పంచ్ ఆపీసురావు విలేకర్లకు తెలిపారు. ఏనుగుల గుంపు గ్రామాల్లోకి రాకుండా ఎవరికి ఎటువంటి ప్రమాదాలు, ఇబ్బందులు తలెత్తకుండా నిత్యం ఏనుగుల గుంపు కదలికలను సుమారు పది మంది ట్రాకర్స్‌తో పాటు బీట్ అధికారి ఉమామహేశ్వరరావు పరిశీలిస్తున్నట్లు తెలిసింది. బీట్ అధికారి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ వసప పరిసర గ్రామ ప్రజలకు పలు సూచనలు చేస్తూ ఎవరూ గజరాజులు తిష్ట వేసిన ప్రదేశానికి వెళ్లవద్దని, ఫోటోలు, పెద్ద పెద్ద శబ్దాలు చేయడం, అగ్ని సంబంధిత వస్తువులతో ఏనుగుల గుంపు కంట పడటం వంటి చర్యలు చేయకూడదని ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు.ఎవరూ ఎటువంటి కవ్వింపు చర్యలకు పాల్పడవద్దని చుట్టుప్రక్కల ప్రజలను ఆయన సూచించారు. వసప పరిసర ప్రాంత ప్రజలు భయడాల్సిన అవసరం ఏమీ లేదని అవసరమైన చర్యలు అటవీశాఖ తరపున చేపడుతూ ఏనుగుల గుంపును తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఏటా ఈ ఏనుగుల గుంపు వేసవికాలంలో యధేచ్చగా మండలంలో ప్రవేశించి ఆస్తినష్టంతో పాటు ప్రాణనష్టానికి కూడా అవకాశమున్న నేపథ్యంలో ఇప్పటికైనా సంబంధిత ఫారెస్ట్ అధికారులు, ప్రభుత్వ యంత్రాంగం, ప్రజాప్రతినిధులు శాశ్వత పరిష్కారం చూపి ఏనుగల రాకతో భయభ్రాంతులకు గురౌతున్న వంశధార నదీ తీర ప్రజలకు సత్వర పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

# 15న కేంద్ర, రాష్ట్ర మంత్రులు పర్యటన

నందిగాం, మార్చి 13 ప్రభాతవార్త



పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో ఈ నెల 15వ తేదీన పలాస-కాశీబుగ్గ జంట పట్టణాల్లో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, పలాస శాసనసభ్యులు గౌతు శిరీష పర్యటన సందర్భాన్ని పురస్కరించుకుని పలు అభివృద్ధి కార్యక్రమాలు, శంకుస్థాపనలు జరగవల్సి ఉన్న ప్రదేశాలలో కమిషనర్ ఎన్.రామారావు ఏర్పాట్లును పరిశీలించారు. 18వ వార్డు రోటరీ నగర్, 24వ వార్డు పురుషోత్త పురం, 17వ వార్డు సాయి కాలనీలలో మొత్తం పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం పరిధిలో సుమారు కోటి రూపాయల వ్యయం కాగల మొత్తం 15 అభివృద్ధి కార్యక్రమాలకు గాను శంకుస్థాపన కార్యక్రమాల ఏర్పాట్లును క్షేత్రస్థాయిలో కమిషనర్ పరిశీలన చేయడం చేశారు. పురపాలక సంఘం పరిధిలో పలాస-కాశీబుగ్గ జంట పట్టణాల్లో బందోబస్తు మరియు ప్రోటోకాల్ ప్రాప్తికి తీసుకోవల్సిన ముందస్తు చర్యలపై కాశీబుగ్గ డీఎస్పీ సమావేశమై చర్చించారు. ఈ పర్యటనలో కమిషనర్‌తో పాటు శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉదయ్‌కుమార్, వెంకటేశ్వరరావు, శానిటరీ సూపర్‌వైజర్లు శ్రీనివాసరావు, మోహన్, సోమేశ్వరరావు, సత్య పాల్గొన్నారు.

# మురుగునీరుకు మరుగులేదా..?

## -పాఠశాల డ్రైనేజీ పంట పొలాల్లో -అక్కడకు వస్తే ముక్కు మూసుకోవల్సిందే



ఆముదాలవలస, మార్చి 13 ప్రభాతవార్త

ప్రైవేటు పాఠశాల యాజమాన్య వ్యవహార శైలి కారణంగా చుట్టుప్రక్కల వారు, రైతులు, డ్రైనేజీ కాలుష్యం కారణంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సిఎస్‌పి రోడ్‌లో ఉన్న ఒక పాఠశాల విద్యార్థులు వాడే మురుగునీరు అంత పక్కనే ఉన్న పంట పొలాల్లోకి చేరుకుని దుర్వాసన వెదజల్లు తుంది. ముఖ్యంగా రైతులు వంశధార కాలువకు వారి పంట పొలాలకు వెళ్లాలంటే ముక్కు మూసుకుని వెళ్లాల్సిందే. దుర్వాసనకు వ్యాధుల బారిన పడుతున్నారు. ఇదేమిటని పాఠశాల యాజమాన్యాన్ని ప్రశ్నిస్తే వారి నుంచి బెదిరింపులే సమాధానాలుగా వస్తున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. విద్యార్థుల నుంచి వేలల్లో ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ వారికి కల్పించాల్సిన కనీస మౌళిక వసతులు లేకపోవడంతో పాఠశాలలోని డ్రైనేజీ కాలుష్యం పక్కనే ఉన్న పొలాల్లోకి వెళ్తుంది. దీంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అంతే కాకుండా ఆ దారిలో వెళ్లే హిరమండలం ప్రయాణీకులు అక్కడ వెదజల్లే కాలుష్యం కారణంగా వ్యాధుల బారిన పడుతున్నామని ఆందోళన చెందుతున్నారు.

### పాఠశాల డ్రైనేజీ పంట పొలాల్లో:

స్థానిక ప్రైవేట్ పాఠశాల టాయిలెట్స్ నుంచి వచ్చే డ్రైనేజీ కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారు. సెప్టిక్ ట్యాంకులు నిర్మాణం చేసుకుని అటువైపుగా కింద నుంచి పైపుల ద్వారా మురుగును ఇతర ప్రాంతాలకు తరలించడంపై రైతులు గగ్గోలు పెడుతున్నారు.

### విద్యార్థులకు కనీస వసతులు కరువు:

కార్పొరేట్ స్థాయిలో ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యం విద్యార్థులకు కనీస వసతులు కల్పించడం లేదన్న విమర్శలు ఉన్నాయి. పాఠశాలలో టాయిలెట్స్ మరుగుదొడ్లు అధ్వాన్నంగా ఉన్నాయి. దీంతో అక్కడి డ్రైనేజీ పంట పొలాల్లోకి ప్రవహిస్తోంది. వేలలో ఫీజులు వసూలు చేసి కనీస మౌళిక వసతులు కల్పించకపోవడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. వివిధ రకాల ఫీజులు పేరు చెప్పి అమాంతం తల్లిదండ్రులను దోచేస్తున్నారని వారు ఆవేదన చెందుతున్నారు. ఉదయం, మధ్యాహ్నం విరామ సమయంలో విద్యార్థులు రోడ్ల మీదకు వచ్చి మలవిసర్జన చేయడం వల్ల వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, మండల అధికారులు స్పందించి ఇక్కడ రైతులను ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

# సంపద తయారీ కేంద్రంను తనిఖీ చేసిన డీపీఓ



సంతబొమ్మాళి, మార్చి 13 ప్రభాతవార్త

సంతబొమ్మాళిలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని జిల్లా పంచాయతీ అధికారి భారతి సౌజన్య గురువారం తనిఖీ చేశారు. తడి చెత్త, పొడి చెత్త వేరు చేయుట, అలాగే వర్మీ కంపోస్టు తయారీ కోసం అక్కడ క్లాత్ మిత్రాలను అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలో శాలివీధిలో తడి పొడి చెత్త సేకరణ ఎలా చేస్తున్నారోనని గ్రామస్తులకు అడిగి తెలుసుకున్నారు అలాగే కోటపాడులో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంను డీపీఓ పరిశీలించారు. ఈఓపీఆర్‌డి ఐ.పద్మజ, గ్రామపంచాయతీ సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి అప్పారావు, పంచాయతీ కార్యదర్శి దుంపల శ్రీనివాసరావు, అలాగే గ్రామపంచాయతీ క్లాత్ మిత్రలు, మండలంలోని వివిధ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సైరిగాంలో ఉచిత మెగా వైద్య శిబిరం

జలుమూరు, మార్చి 13 ప్రభాతవార్త



మండలంలోని సైరిగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఉచిత మెగా కంటి వైద్య శిబిరం శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించినట్లు వైద్యాధికారి గురునాధరావు పేర్కొన్నారు. శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వైద్యాధికారి రిషిక కంటి పరీక్షలను జరిపారు. ఆమె మాట్లాడుతూ అన్ని కంటి వ్యాధులకు ఉచితంగా జరుపబడును. శుక్లం ఆపరేషన్‌కు ఎంపికైన నిరుపేదలకు కేటరాక్ట్ ఉచిత చికిత్స (లెన్స్) అమర్చి ఉచితంగా ఆపరేషన్ చేయబడునని వైద్యాధికారి తెలిపారు. కంటి మీద కండ, మెల్ల కన్ను సరి చేయుట మరియు కంటి శుక్లాలు ఉన్న పెద్దలకు, పిల్లలకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా ఆపరేషన్ చేయబడునని తెలిపారు. కంటి ఆపరేషన్‌కు ఎంపికైన వారికి అదే రోజున లేదా దపాలు వారీగా ఆపరేషన్ కొరకు శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి బస్సులో తీసుకుని వెళ్లుటకు సౌకర్యం కల్పించాం. మరలా తిరిగి క్యాంపు స్థలం వద్దకు చేర్చబడునని తెలిపారు. ఈ శిబిరం వద్దకు 89 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా అందులో కేటరాక్ట్ 18 మంది, ఆథెర్స్ ఇద్దరు, మొత్తం ఆపరేషన్‌కు ఎంపకైనవారు 20 మంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులు శ్రీనివాసరావు, శ్రీకాకుళం జిల్లా శంకర్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ అప్పలరాజు, క్యాంపు కోఆర్డినేటర్ సిహెచ్ అశ్వినికుమార్, సైరిగాం ఆరోగ్య విస్తరణాధికారి సిమ్మ సోమేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్జాతీయ కిడ్నీ దినోత్సవం




జలుమూరు, మార్చి 13 ప్రభాతవార్త

జలుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారు అచ్యుతాపురం పిహెచ్‌సి వైద్యధాకిరి ప్రసన్న లక్ష్మి సిబ్బంది అంతర్జాతీయ కిడ్నీ దినోత్సవంను గురువారం జరిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎస్‌ఎన్ రాజులు, ఏఎన్‌ఎం లక్ష్మీభాయి, ఏఎస్‌హెచ్ ఏ.లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు వైద్యాధికారి ప్రసన్నలక్ష్మి 88 మందికి ఫైలేరియా కిట్స్ పంపిణీ చేశారు.

# వైద్య సేవలు అందించి, ఆశ్రమానికి అప్పగించి...

సోంపేట, మార్చి 13 ప్రభాతవార్త



సీతయ్య ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న మానసిక వికలాంగులను వైద్యం నిమత్తం విశాఖపట్నం ప్రభుత్వ మానసిక ఆసుపత్రిలో 5 మాసాలుగా వైద్య సేవలను అందించి బుధవారం ఆశ్రమానికి అప్పగించి మానవత్వం చాటుకున్నారు. మనో బంధు సూపర్‌వైజర్ (భీమవరం) లింగం బాలసురేష్, మానసిక వికలాంగులు దుర్గా, లక్ష్మిలను వైద్య పరీక్షలలో భాగంగా విశాఖపట్నం ప్రభుత్వ మానసిక ఆసుపత్రిలో గత 5 మాసాలుగా వైద్య సేవలను అందిచి తేరుకున్న అనంతరం తిరిగి ఆశ్రయం దరి చేర్చిన సంస్థ ప్రతినిధులకు సీతయ్య ఫౌండేషన్ నిర్వాహకులు గుల్ల రమేష్, మోహనరావులు అభినందించారు.

# కలెక్టర్ కార్యాలయం ఎదుట 48 గంటల ధర్నా

సీతంపేట, మార్చి 13 ప్రభాతవార్త

జీడి పిక్కలకు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17, 18 తేదీల్లో మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట 48 గంటలు ధర్నా కార్యక్రమం చేయడం జరుగుతుందని ఏపీ ఆదివాసీ గిరిజన రైతు సంఘాల మండల అధ్యక్ష కార్యదర్శులు బి.సాయి, జె.శ్రీరాములు తెలిపారు. ప్రభుత్వ కాలేజీలు పెట్టాలని, వంద పడకల హాస్పిటల్ పూర్తి చేసి ప్రభుత్వ మెడికల్‌కాలేజీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# మండల స్థాయి ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళిక సమావేశం

కంచిలి, మార్చి 13 ప్రభాతవార్త



మండల వ్యవసాయ అధికారి మరియు మండల సమాఖ్య ఏపీఎం మరియు ప్రకృతి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కంచిలి మండల మహిళా సమాఖ్య వద్ద మండల స్థాయి ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళిక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా ఎం.ధనుంజయరావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి ఖరీఫ్ ప్రధాన పంటకు ముందు 18-30 రకాల విత్తనాలతో పీఎండిఎస్ వేయించాలని దాని ద్వారా ప్రధాన పంటకు అవసరమైన 59 రకాల పోషకాలు లభిస్తాయని తెలియజేశారు. ఏపీఎం మాట్లాడుతూ స్వయం సమాయక సంఘాల సభ్యులతో పెరటి తోటలు వేయించాలని తద్వారా వారి కుటుంబ అవసరానికి కావల్సిన కూరగాయలు వారే ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పండించుకుని తినడం ద్వారా వారి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడుతుందని తెలియజేశారు. ఎన్‌ఎఫ్‌ఏ శివాజీ మాట్లాడుతూ ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళిక యొక్క ఆవశ్యకత, కెఎపిలో ఆర్‌ఎస్‌కె సిబ్బంది యొక్క పాత్ర, మహిళసంఘాల పాత్ర, విఓఏ మరియు విఓ-ఓబిల పాత్రను పిపిటి ద్వారా వివరించడం జరిగింది. యూనిట్ ఇన్‌చార్జ్ శివానందం మాట్లాడుతూ పీఎండిఎస్ ఉపయోగాలు, కెఎపి యొక్క ప్రణాళికలోని అంశాలు, కిచెన్ గార్డెన్ ఉపయోగాలు మరియు ప్రకృతి వ్యవసాయ రైతు అనుభవాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, మండల సమాఖ్య ఎపిఎం, మండల సమాఖ్య అధ్యక్షులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది యూనిట్ ఇన్‌చార్జ్‌లు, ఐసిఆర్‌పిలు హాజరయ్యారు.

# ఫీడర్ అంబులెన్స్‌లో ప్రసవం... తల్లి బిడ్డ క్షేమం

కంచిలి, మార్చి 13 ప్రభాతవార్త




కంచిలి మండలం కుంబరి నౌగాం గ్రామానికి చెందిన సునీత బెహరా అనే గర్భిణీకి గురువారం మధ్యాహ్నం పురిటి నొప్పులు వచ్చాయి. ఈ మేరకు సమాచారం అందుకున్న ఎంఎస్‌పల్లి పిహెచ్‌సి పీడర్ అంబులెన్స్ ఈఎంటి అజయ్ గ్రామానికి వెళ్లి గర్భిణీని పిహెచ్‌సికి తీసుకువెళ్తున్న సమయంలో మార్గమధ్యలో నొప్పులు ఎక్కువ అయ్యాయి. మార్గ మధ్యలోనే గర్భిణీకి ప్రసవం చేసి అనంతరం ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు ఈఎంటి పలువురు అభినందనలు తెలిపారు.

# చెక్‌పోస్టును తనిఖీ చేసిన ఎక్సైజ్ అధికారులు

ఇచ్ఛాపురం, మార్చి 13 ప్రభాతవార్త



ఆంధ్రా ఒడిశా సరిహద్దు పురుషోత్తపురంవద్ద ఉన్న చెక్‌పోస్టును ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ సిహెచ్ తిరుపతినాయుడులు తనిఖీ చేశారు. ఒడిశా నాటుసారా, గంజాయి, మద్యం అక్రమ రవాణా జరగకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఎక్సైజ్ స్టేషన్‌ను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. నవోదయం 2పై సూచనలు చేశారు. నాటుసారా అమ్మకాలు జరిపే గ్రామాలపై నిఘా ఉంచి దాడులు చేయాలని చెప్పారు. ఎంఆర్‌పి ధరలకు మించి మద్యం అమ్మకాలు సాగిస్తూ ఫిర్యాదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ పి.దుర్గాప్రసాద్, మొబైల్ సీఐ జీవీ రమణ, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ స్థలాల క్రమబద్ధీకరణకు అవకాశం



ఇచ్ఛాపురం, మార్చి 13 ప్రభాతవార్త

ప్రభుత్వ భూముల్లో అనాధికార నివాస ఆక్రమణల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు తహశీల్దార్ వెంకటరావు చెప్పారు. 2019 అక్టోబర్ 15కు ముందు ఖాళీ స్థలాల్లో అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో నివాసాలు ఏర్పరుచుకున్న నిరుపేదలకు క్రమబద్ధీకరణకు అవకాశం ఉన్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడా సొంత భూమి గాని, ఇల్లు గాని ఉండకూడదని, లబ్ధిదారు కుటుంబ సభ్యులకు గృహనిర్మాణ పథకంలో ఇల్లు మంజూరు కాకూడదని చెప్పారు. కుటుంబంలో ఉన్న మహిళ పేరుతో నెలకు గ్రామాల్లో 10వేలు, పట్టణాల్లో 12వేలు ఆదాయం ఉన్న వారు క్రమబద్ధీకరణకు ధరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. 150చదరపు గజాల వరకు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేస్తామని, 151 నుంచి 300చదరపు గజాల వరకు రిజిస్ట్రేషన్ విలువలో 15 శాతం చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. సంబంధిత ఆధారం గల ధృవపత్రాలతో ధరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# అక్రమ గంజాయి రవాణాపై నిరంతర నిఘా : సీఐ

నరసన్నపేట, మార్చి 13 ప్రభాతవార్త



నరసన్నపేట పోలీసులు గంజాయి రవాణాపై ఉక్కు పాదం మోతున్నారు. మండలంలోని దేవాది జాతీయ రహదారి వద్ద నిర్వహించిన తనిఖీలలో ఒరిస్సాకు చెందిన షేక్ గుల్సన్ అనే వ్యక్తి నుంచి నాలుగు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఇతడు ఒరిస్సా నుంచి విశాఖపట్నంకు గంజాయి రవాణా చేస్తున్నట్లు సీఐ జె.శ్రీనివాసరావు, ఎస్సై దుర్గాప్రసాద్, పోలీసులు తెలియజేశారు. నరసన్నపేట పట్టణ పరిసర ప్రాంతాలలో గంజాయి వినియోగం రవాణాపై నిఘా పెంచినట్లు ఈ సందర్భంగా పోలీసులు తెలియజేశారు. ఇలాంటి చర్యలకు ఎవరు పాల్పడినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# సిగ్నల్ ఉండదు...ఫోన్లు పని చేయవు

## నౌపడలో ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ పరిస్థితి

సంతబొమ్మాళి, మార్చి 13 ప్రభాతవార్త

మండలంలో నౌపడ గ్రామంతో పాటు పరిసర ప్రాంతాలలో ఎయిర్‌టెల్ సిగ్నల్ సరిగా పని చేయక కస్టమర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుత రోజుల్లో దేశంలో 5జీ, 6జీ నెట్‌వర్క్‌లతో ప్రయాణం చేస్తుంటే నౌపడలో ఎయిర్‌టెల్ సిగ్నల్ 2జీ కన్నా దారుణంగా ఉందని కస్టమర్లు తమ ఆవేదనను వ్యక్త పరుస్తున్నారు. కాల్స్ కలవాలన్నా, ఇంటర్నెట్ పని చేయాలన్నా ఎస్ఎంఎస్ ఓటీపీలు రావాలన్నా డాబాలు, రోడ్లు, వాటర్ ట్యాంకులు ఎక్కాల్సిన పరిస్థితి ఉందని అంటున్నారు. గత కొద్దిరోజులుగా సిగ్నల్ సరిగా లేక వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర వేళల్లో ఎయిర్‌టెల్ కస్టమర్లు పడరాని పాట్లు పడుతున్నారు. రేషన్ సరుకులు, పింఛన్లు, విద్యార్థులు బయోమెట్రిక్‌లు, ఉద్యోగులు ఫేస్‌యాప్ వంటి ఆన్‌లైన్ సర్వీసులకు ఇక్కట్లు తప్పడం లేదు. ఎయిర్‌టెల్ సిమ్ వాడుతున్న కస్టమర్లు ఆన్‌లైన్ సేవలు ఇంటర్నెట్ కాల్స్ పొందాలంటే సిగ్నల్ వచ్చిన ప్రాంతానికి తరలి వెళ్లాల్సి వస్తోంది. నౌపడ గ్రామంలో వ్యాపారస్తులు విద్యార్థులు, ఉద్యోగులు ఎయిర్‌టెల్ సిగ్నల్ వలన తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నౌపడ పరిసర ప్రాంతంలో సిగ్నల్ ఉండి కాల్స్ ఇంటర్నెట్ పని చేసేలా చర్యలు చేపట్టాలని కస్టమర్లు కోరుతున్నారు.

# మూలపేట పోర్టు నిర్వాసితులకు ప్లాట్లు కేటాయింపు

సంతబొమ్మాళి, మార్చి 13 ప్రభాతవార్త



మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్ట్ నిర్వాసితులకు ప్లాట్లులను టెక్కలి ఆర్‌డిఓ కృష్ణమూర్తి లాటరీ ద్వారా గురువారం కేటాయించారు. మూలపేట, విష్ణుచక్రం గ్రామాలకు గాను నౌపడలో 58 ఎకరాల్లో 596 కుటుంబాలకు ప్లాట్లును కేటాయించారు. పోర్ట్ నిర్మాణంతో గ్రామాన్ని కోల్పోతున్న విష్ణుచక్రం గ్రామస్తులకు ముందుగా 80 మందికి పునరావాస కాలనీలో ప్లాట్లును కేటాయించారు. ఎవరికి ఎటువంటి సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. మరో రెండు నెలల్లో గ్రామాలకు తరలించవల్సి వస్తోందని అందుకు మీ అందరూ సహకరించాలని కోరారు. అంతకు ముందు పునరావాస కాలనీలో భూమిపూజను చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అప్పలరాజు, విష్ణుచక్రం గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆటోలకు సీరియల్ నెంబర్లు కేటాయింపు

## వీరఘట్టంలో పోలీసులు సరికొత్త ప్రయోగం

వీరఘట్టం, మార్చి 13 ప్రభాతవార్త

వీరఘట్టం మండలంలో ఆటోలకు గురువారం సీరియల్ నెంబర్లును కేటాయిస్తూ వీరఘట్టం పోలీసులు సరికొత్త ప్రయోగానికి నాంది పలికారు. ఈ సందర్భంగా 240 ఆటోలకు సీరియల్ నెంబర్లు స్టిక్కర్లును పంపిణీ చేశారు. ఈ విధానం ఎక్కడో ఉండొచ్చు గాని వీరఘట్టం మండలంలో ఇంత వరకు ఏ ఒక్క ఎస్సై కూడా ఈ సరికొత్త వ్యూహానికి సాహసించిన దాఖలాలు లేవు. అయితే ప్రస్తుత ఎస్సై జి.కళాధర్ ఒక అడుగు ముందుకేసి ఎంతో శ్రమించి ప్రజలకు మేలు కలిగే విధంగా ఎంతో సాహసించారు. ఏదైన సంఘటన జరిగితే ఆటో సీరియల్ నెంబర్ చెబితే అందుకు సంబంధించిన పూర్తి సమాచారం పోలీసులకు చేరవేస్తుంది. ఆటోలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ముందుగానే పోలీస్ స్టేషన్‌లోని కంప్యూటర్‌లో పొందుపరిచారు. వీరఘట్టం నుంచి ప్రయాణించే ఆటో ఎక్కడైనా ఎటువంటి ప్రమాదానికి గురైనా లేదా ప్రయాణీకులను మోసం చేసిన ఆటో సీరియల్ నెంబర్ పోలీసులకు చేరవేస్తే క్షణాల్లో వాటి వివరాలను చెప్పేందుకు వీలుగా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఆటోలో ఏదైనా స్మగ్లింగ్ జరిగినా, నిషేదిత వస్తువులు తీసుకెళ్లినా, అసాంఘిక కార్యక్రమాలు చేపట్టినా సంబంధిత వ్యక్తులు ఆటో సీరియల్ నెంబర్ పోలీసులకు చెబితే తమకు అన్ని వివరాలు చెప్పినట్లేనని ఎస్సై కళాధర్ వివరించారు. నేరాలు నియంత్రణలో భాగంగా ఆటోలకు సీరియల్ నెంబర్లు ఇవ్వడం పట్ల మీ ప్రాంత ప్రజలు పోలీసులకు అభినందనలతో ముంచేత్తుతున్నారు.



